విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

గురువారం 14, ఆగస్టు -2025 4 పేజీలు

హత్యాయత్నానికి పాల్పడిన వారిని అరెస్టు చేయాలి

విశాలాంధ్ర - నెల్లూరు టౌన్ :దగదర్తి మండలం బాడుగులపాడులో మల్లి తిరుపతయ్య అనే వ్యక్తిపై హత్యాయత్నానికి పాల్పడిన వారిని అరెస్టు చేయాలని జిల్లా వడ్డెర సంఘం నాయకులు డిమాండ్ చేశారు. బాడుగుల పాడుకు చెందిన మల్లి తిరుపతయ్య పై అదే గ్రామానికి చెందిన పందిళ్ళ దయాకర్, తాళ్లూరు రమణయ్య, గద్దె శ్రీహరి తో పాటు పలువురు వ్యక్తులు మారణాయుధాలతో దాడి చేసి హత్యాయత్నం చేశారు. ఈ సంఘటనలో తీవ్రంగా గాయపడిన తిరుపతయ్య నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఆసుపత్రిలో ఉన్న బాధితుడిని జిల్లా వడ్డెర సంఘం నాయకులు బెల్లంకొండ శ్రీనివాసులు, వల్లపు వెంకటేశ్వర్లు, న్యాయవాదులు ఇర్ల వెంకట రమణయ్య, గుంజి నరేష్ పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరుపతయ్య పై హత్యాయత్నం చేసిన వారిని అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిందితులపై రౌడీషీట్ ఓపెన్ చేయాలని డిమాండ్ చేశారు.

17న సీపీఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

- సిపిఐ జిల్లా కార్యదర్శి దామ అంకయ్య పిలుపు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ఆగష్టు17, 18, 19తేదీలలో నెల్లూరు నగరంలో జరిగే సిపిఐ జిల్లా మహాసభలను, ఆగస్టు 20 నుంచి 25 వరకు ఒంగోలులోజరిగే రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి సిపిఐ జిల్లాకార్యదర్శి దామాఅంకయ్య పిలుపునిచ్చారు. సిపిఐ కార్యాలయంలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర మహాసభలు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దామా అంకయ్య మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ ఒక చరిత్ర కలిగినటువంటి పార్టీ అన్నారు. దేశ స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొని దేశం కోసం ప్రాణార్పణ చేసినటువంటి పార్టీ అని పేర్కొన్నారు. ఎన్నో పోరాటాల ద్వారా ప్రజల పక్షాన ఉండే పార్టీ భారతదేశంలో పార్టీ ఆవిర్భవించి100 సంవత్సరాలు పూర్తిచేసుకుందన్నారు. ఒక నిర్మాణ పరంగా ప్రజల పక్షాన పోరాటాలు చేస్తున్న ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ నిర్మాణంలో భాగంగా ప్రతి మూడు సంవత్సరాలకి శాఖ,మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర మహాసభలు జరుపుకోవడం ఆనవాయితీగా జరుగుతుందన్నారు. అందులో భాగంగా ఈనెల 17, 18,19 తేదీ నెల్లూరు నగరంలో

2 లో

స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధం కండి

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : రాష్ట్రంలో కల్లా ప్రత్యేక స్థానం ఉన్న జిల్లా నెల్లూరు అని అలాంటి జిల్లాలో భారతీయ జనతా పార్టీకి మొదటినుంచి ప్రత్యేకత ఉందన్నారు. అలాంటి ఈ జిల్లాలో రాబోయే స్థానిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడుపివిఎన్ మాధవ్ పిలుపునిచ్చారు. బుధవారం నెల్లూరు కస్తూరి దేవి కళాక్షేత్రంలో జరిగిన విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిజెపి కార్యకర్తలు అంటేనే ఒక ప్రత్యేకత ఉంటుందని వారు సిద్ధాంతాలతో రాజీపడదని ప్రజా సమస్యల పరిష్కారంలో పోరాటం చేసేందుకు ఎప్పుడు సిద్ధంగా ఉంటారని గుర్తింపు ఉందన్నారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జరుగుతున్న పరిణామాలపై కార్యకర్తలు కలత చెందిన విషయాన్ని పలు జిల్లాలలో తన దృష్టికి తెచ్చారని భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు కూటమి ప్రభుత్వంలో సముచిత స్థానం ఉండేలా కార్యకర్తలమాటే తన మాటగా ఆయన హామీ ఇచ్చారు.కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో అంగన్వాడి పాఠశాల వద్ద నుండి సీసీ రోడ్ల వరకు నిర్మిస్తుందని ఈ నిధులన్నీ భారత ప్రభుత్వం ద్వారానే నేరుగా పంచాయతీలకు అందుతున్నాయని తెలియజేశారు.నామినేటెడ్ పదవుల్లో కూడా తమకు వాటా కల్పించాలని గట్టి పట్టుదలతో పనిచేయడం జరుగుతుందని అన్నారు. నెల్లూరు జిల్లాతో తనకు ఎంతో ఆత్మీయ అనుబంధం ఉందని జనసంఘ్ జనతా భారతీయ జనతా పార్టీ లకు మొదటి నుంచి ఈ జిల్లాలో ప్రత్యేక ఆదరణ ఉందన్నారు.ఈ క్రమంలోనే 1968లో అన్నదాత మాధవరావు ఈ జిల్లా నుంచి చట్టసభలకు వెళ్లారని తెలిపారు.. అదేవిధంగా 1977లో వెంకయ్య నాయుడు నెల్లూరు జిల్లా నుంచి ప్రాతినిధ్య ఊహించారని ఆయన గుర్తు చేశారు.కూటమి ప్రభుత్వంలో కార్యకర్తల అసంతృప్తికి గురైన విషయం నిజమేనని ఎక్కడి ఎక్కడ ఈ అంశాన్ని పరిగణితంలోకి తీసుకొని సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. త్వరలోనే రామాయపట్నం పోర్టు నిర్మితమవుతుందని ఎయిర్పోర్ట్ కూడా నిర్మాణ ప్రక్రియకు

2 లో

పేదరికం లేని సమాజాన్ని నిర్మించడమే పి-ఫోర్ లక్ష్యం : కావలి ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కావలి : పేదరికం లేని సమాజాన్ని నిర్మించడమే పి-ఫోర్ లక్ష్యమని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. కావలి ఆర్డీవో కార్యాలయంలో బుధవారం పి-ఫోర్ కార్యక్రమంపై ఆర్డీవో సన్నీ వంశీ కృష్ణ తో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అట్టడుగులో ఉన్న కుటుంబాలను ఆదుకోవడం కోసం ఈ పి-ఫోర్ కార్యక్రమాన్ని రూపొందించామని, ముఖ్యమంత్రి స్వయంగా పేద కుటుంబాలను ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరూ పేద వర్గాలకు మార్గదర్శకులుగా వ్యవహరించాలని కోరారు. కావలి నియోజకవర్గంలో 9000 పేద కుటుంబాలను గుర్తించినట్లు, గ్యాస్ కనెక్షన్లు లేని, ఇంకా కట్టెల మీద వంట చేసుకునే కుటుంబాలు అధికంగా ఉన్నాయని వివరించారు. ఈ కుటుంబాలను "బంగారు కుటుంబాలు"గా మార్చడం లక్ష్యంగా, ప్రతి కుటుంబానికి ఒక మార్గదర్శిని ఏర్పాటు చేయాలని నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ సందర్భంలో 1350 మంది పేద కుటుంబాలను దత్తత తీసుకోవడానికి ముందుకు వచ్చారని ఆయన వెల్లడించారు. దత్తత ప్రక్రియపై ఉన్న అపోహలను తొలగిస్తూ, దీని వల్ల ప్రభుత్వాలు లేదా

2 లో

అన్ని దానాల్లోకి అవయవదానం మిన్న

విశాలాంధ్ర-కావలి: అన్ని దానాల్లోకెల్లా అవయవదానం గొప్పదని, దీని ద్వారా ఎనిమిది మందికి పునర్జన్మ ప్రసాదించవచ్చని కావలి ఉమెన్ ఫోర్స్ కన్వీనర్ సి. శారద అన్నారు. ప్రపంచ అవయవదాన దినోత్సవం సందర్భంగా బుధవారం స్థానిక జర్నలిస్ట్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాను మరణానంతరం అవయవదానం చేస్తానని ప్రకటించారు."గతంలో అన్నదానం, ఆ తర్వాత రక్తదానం గొప్పవని చెప్పేవారు. కానీ, అన్ని దానాల కంటే అవయవదానం అత్యంత గొప్పది అని అన్నారు. మరణానంతరం మన శరీరం మట్టిలో కలిసిపోతుంది లేదా కాలి బూడిదవుతుంది అని అదే శరీరంలోని అవయవాలను దానం చేస్తే ఎనిమిది మందికి ప్రాణం పోసిన వారవుతాం అని సంప్రదాయాల కన్నా మానవత్వం మిన్న అని మనం గుర్తించాలి" అని శారద అన్నారు. భారతదేశంలో అవయవ మార్పిడి అవసరమైన వారి సంఖ్య లక్షల్లో ఉంటే, దానం చేయడానికి ముందుకు వచ్చే వారు మాత్రం చాలా తక్కువగా

2 లో

సర్వేపల్లిని నెల్లూరు జిల్లాలోనే కొనసాగించాలి- ఎమ్మెల్యే సోమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:రాష్ట్రంలో జిల్లాల పునర్విభజనప్రక్రియను స్వాగతిస్తున్నాకూటమి ప్రభుత్వ ఎన్నికల హామీ అమలులో భాగంగా ఉప సంఘముగా నియమితులైన మంత్రులకు అభినందనలు.కొత్తగా ఏర్పాటు చేయనున్న గూడూరు జిల్లాలో సర్వేపల్లి నియోజకవర్గాన్ని కలుపుతారని విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. కందుకూరు నియోజకవర్గాన్ని ప్రకాశం జిల్లాలో కలుపుతామని బహిరంగసభలో ప్రజలకు సీఎంనారా చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చివున్నారు. గూడూరు నియోజకవర్గాన్ని శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలో కలపాలని ప్రజలతో పాటు స్థానిక ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ పలు వేదికలపై కోరియున్నారు. ఈ విషయం లోనూ ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించిన విషయాన్ని తమరి దృష్టికి తెస్తున్నాం. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కందుకూరు నియోజకవర్గాన్ని ప్రకాశం జిల్లాలో కలిపితే ఎలాంటి అభ్యంతరం లేదు. కానీ సర్వేపల్లి నియోజకవర్గం విషయంలోపలు అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని కోరుతున్నా సర్వేపల్లి నియోజకవర్గం నెల్లూరు నగరానికి చుట్టుపక్కల విస్తరించివుంది. నెల్లూరు నగరానికి సరిగ్గా తూర్పున తోటపల్లి గూడూరు, ముత్తుకూరు మండలాలు ఉన్నాయి. పడమర దిక్కున పొదలకూరు మండలం ఉండగా, దక్షిణాన వెంకటాచలం మండలం నెల్లూరులో కలిసిపోయివుంది. గూడూరు కేంద్రంగా ఏర్పాటయ్యే జిల్లా కేంద్రానికి తోటపల్లిగూడూరు, ముత్తుకూరు, పొదలకూరు మండలాల ప్రజలు వెళ్లాలంటే నెల్లూరుకు వచ్చి వెళ్లాల్సిన పరిస్థితి. కందుకూరు నియోజకవర్గంతో పాటు రామాయపట్నం పోర్టు ప్రకాశం జిల్లాలో చేరిపోనుంది. సర్వేపల్లి కొత్త జిల్లా గూడూరులో కలిస్తే నెల్లూరు జిల్లా ప్రజలు

2 లో

17న సీపీఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

(మొదటి పేజీ తరువాయి)

కోటమిట్ట షాదీ మంజిల్‌లో జిల్లా మహాసభలు నిర్వహిస్తామన్నారు. ఈ జిల్లా మహాసభలకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, రైతు సంఘం జాతీయ కార్యదర్శి రావుల వెంకయ్య, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జగదీష్, ఈశ్వరయ్య, హరినాథ్ రెడ్డి, ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎస్.వెంకట్ సుబ్బయ్య పాల్గొంటారు.ఈ సందర్భంగా 17వ తేదీ ఆదివారం ఉదయం పది గంటలకు నెల్లూరు నగరంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట గల మహబూబ్ ఖాన్ పార్కు వద్ద నుండి ప్రదర్శన బయలుదేరి కోటమిట్ట షాది మంజిల్ వరకు జరుగుతుందన్నారు. అనంతరం షాదీ మంజుల్లో బహిరంగ సభ జరుగుతోందని తెలిపారు. అదేవిధంగా 18వ తేదీ ప్రతినిధుల సభ జరుగుతుందని అంకయ్య తెలిపారు. అలాగే సిపిఐ 28వ రాష్ట్ర మహాసభలు ఒంగోలు నగరంలో జరుగుతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా 23వ తేదీ ఒంగోలు నగరంలో బహిరంగ సభ ప్రదర్శన జరుగుతోందని వివరించారు. జిల్లా, రాష్ట్ర మహాసభలలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని దామాంకయ్య విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ సిరాజ్, మధు, షానవాజ్, మహిళా సంఘం నాయకురాలు శిరీష, సుబ్బరాయుడు పాల్గొన్నారు.

సర్వేపల్లిని నెల్లూరు జిల్లాలోనే కొనసాగించాలి- ఎమ్మెల్యే సోమిరెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

కృష్ణపట్నం పోర్టును కూడా కోల్పోతారు. ఇక నెల్లూరు జిల్లా ప్రజలకు మిగిలింది నారేత వేసుకోవడం, వరికోత కోసుకోవడం మాత్రమే. కృష్ణపట్నం, రామాయపట్నం పోర్టులు, విక్రమ సింహపురి యూనివర్సిటీతో పాటు ఎంతో ప్రాముఖ్యతను నెల్లూరు కోల్పోతుంది. జిల్లాలో ప్రధాన జలాశయమైన సోమశిల ప్రాజెక్టు కింద ఆయకట్టు మొత్తం ఎక్కువ శాతం కోవూరు, సర్వేపల్లి నియోజకవర్గాల్లోనే ఉంటుంది. సర్వేపల్లిని తీసుకెళ్లి గూడూరులో కలిపితే సాగునీటి పరంగానూ రైతులు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొంటుంది. ప్రజలకు ఏది అనుకూలమైన జిల్లా కేంద్రమో, విభజనతో కొత్తగా వచ్చే సమస్యలేమిటో తదితర అంశాలను మంత్రుల బృందం పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉంది. సర్వేపల్లి నియోజకవర్గాన్ని గూడూరులో కలిపి నెల్లూరు జిల్లా ప్రాముఖ్యతనుతగ్గించే ప్రయత్నాన్ని జీర్ణించుకోలేక పోతున్నాం. దయచేసి మా సర్వేపల్లి నియోజకవర్గ ప్రజల కోరిక ప్రకారం శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోనే కొనసాగించాలని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సర్వేపల్లి నియోజకవర్గ ప్రజలఅభిప్రాయాన్ని మంత్రుల కమిటీ ముందు తీసుకొస్తున్నానని తెలిపారు.

పేదరికం లేని సమాజాన్ని నిర్మించడమే పి-ఫోర్ లక్ష్యం : కావలి ఎమ్మెల్యే

(మొదటి పేజీ తరువాయి)

బ్యాంకులు ఇబ్బంది పెట్టవని స్పష్టం చేశారు. మన కుటుంబాలను మాత్రమే కాదు, పక్కింటివారిని కూడా ఆదుకోవాలి అని పిలుపునిచ్చారు. దేవుని సేవ కన్నా, మానవ సేవ గొప్పదని, సమాజంలో సేవ చేసే వ్యక్తులకు గౌరవం లభిస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా పేదరిక నిర్మూలనలో ప్రభుత్వాలు, ప్రైవేట్ సంస్థలు, ప్రజలు కలసి పనిచేస్తే సమాజం సంపన్నంగా మారుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, మార్గదర్శిలు, ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, పాల్గొన్నారు.

అన్ని దానాల్లోకి అవయవదానం మిన్న

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.కుల, మత సంప్రదాయాలు, విశ్వాసాలు దీనికి అడ్డుగా నిలుస్తున్నాయని ఆమె పేర్కొన్నారు. అవయవాలు పనిచేయక వ్యాధులతో బాధపడుతున్న ఎందరికో అవయవదానం ద్వారా పునర్జన్మను ప్రసాదించే అవకాశం ఉంటుందని, ఈ అమూల్యమైన అవకాశాన్ని ఎవరు వదులుకోకూడదని ఆమె విజ్ఞప్తి చేశారు.అవయవదానంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు స్వచ్ఛంద సంస్థలు, శాస్త్ర విజ్ఞాన వేదికలు ముందుకు రావాలని శారద కోరారు. అలాగే, ఎవరైనా మరణిస్తే, వారి కుటుంబసభ్యులు అవయవదానానికి అంగీకరించేలా "ఊహాత్మక అనుమతి భావన" గురించి కూడా ఆమె వివరించారు. చివరిగా, తాను 70 ఏళ్ల మరణానంతరం తన అవయవాలను దానం చేయడానికి అంకితం చేస్తున్నట్లు ప్రకటించి, తన స్ఫూర్తితో మరికొంతమంది ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధం కండి

(మొదటి పేజీ తరువాయి)

దగ్గరగా ఉందన్నారు... నెల్లూరు ప్రధాన రైల్వే స్టేషన్ రూప్ రేఖలు 300 కోట్ల రూపాయలతో మారిపోయి త్వరలోనే ఒక అద్భుతమైన నెల్లూరు రైల్వే స్టేషన్ ను నెల్లూరు ప్రజలకు అంకితం చేయనున్నట్లు పేర్కొన్నారు.. కేంద్ర క్యాబినెట్ సమావేశంలో కీలకమైన నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.. ఆంధ్రప్రదేశ్లో సెమీ కండక్ట్ హబ్బులు ఏర్పాటు చేసేందుకు క్యాబినెట్ ఆమోదించింది అన్నారు... దీంతో ఉపాధి ఉద్యోగ రంగాలు పెరుగుతాయన్నారు.... నెల్లూరు అంటేనే పవిత్ర పినాకిని తీరాన కొలువుతీరిన రంగనాథ స్వామి మహాకవి తిక్కన గుర్తుకొస్తారని అలాగే జొన్నవాడ కామాక్షమ్మ గొలగమూడి వెంకయ్య స్వామి నరసింహ స్వామి ఇలా సుప్రసిద్ధ పుణ్యక్షేత్రాలకు నిలయమైన నెల్లూరు జిల్లా అభివృద్ధిలో కేంద్ర ప్రభుత్వం ద్వారా ఎంత చేయాలో అంత చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.. కడప బద్వేలు రోడ్ల విస్తరణకు స్వీకారం చెబుతున్నట్లు చెప్పారు... కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలు పంచాయతీ స్థాయి నుండి పట్టణం నగరం మురుకు బిజెపి జెండాచేత పట్టి ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యతనాయకులపైఉందన్నారుఎప్పటికప్పుడు కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించి అందులో లబ్ధిదారులుగా చేర్చాలని ఇందుకోసం పార్టీ కార్యాలయంలో ప్రత్యేక విభాగాన్ని కూడా ఏర్పాటు చేయాలని ఆయన జిల్లా అధ్యక్షుడికి తెలియజేశారు ప్రతి సోమవారం ప్రజా సమస్యల స్పందన కార్యక్రమానికి భాజపా కార్యకర్తలు నాయకులు ప్రభుత్వ కార్యాలయాల వద్ద ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేసి సోమవారం రోజు ప్రజల సమస్యలని కలెక్టర్ జాయింట్ కలెక్టర్ ఆర్డీవో. ఎస్పీ ఇలా 26 శాఖల ఉద్యోగులు అందుబాటులో ఉంటారని వారి దృష్టికి సమస్యలను తీసుకెళ్లి పరిష్కరింప చేసేందుకు కృషి చేస్తే ప్రజా నాయకులుగా గుర్తింపు వస్తుందని అప్పుడు ప్రజాక్షేత్రంలో పోటీ చేసి చట్టసభలకు వెళ్లేందుకు మార్గం ఏర్పడుతుందన్నారు... రాబోయే రోజుల్లో భారతీయ జనతా పార్టీ ప్రజాప్రతినిధులు నెల్లూరు జిల్లా నుండి చట్టసభలకు వెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దయాకర్ రెడ్డి. రాష్ట్ర కార్యదర్శి కందికట్ల రాజేశ్వరి. ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి. రాష్ట్ర ఉపాధ్యక్షుడు వాకాటి నారాయణరెడ్డి. కర్ణాటి ఆంజనేయ రెడ్డి. భరత్ కుమార్ యాదవ్. కాకు విజయలక్ష్మి.పి. సురేంద్ర రెడ్డి.వంశీధర్ రెడ్డి. మండ్ల ఈశ్వరయ్య. కమల తదితరులు పాల్గొన్నారు.

రైళ్లలో దొంగతనాలు చేస్తున్న గజదొంగ అరెస్ట్ రైల్వే డీఎస్పీ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: కదులుతున్న రైళ్లలో దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర గజ దొంగను అరెస్ట్ చేసిన నెల్లూరు రైల్వే పోలీసులు.రైల్వే డీఎస్పీ తెలియజేసిన వివరాల మేరకు నెల్లూరు పోలీసు సబ్ డివిజన్‌లోని నెల్లూరు, గూడూరు కావలి తదితర రైల్వే స్టేషన్లలో జరిగిన రైలు దొంగతనాలు కేసులో దర్యాప్తులో భాగంగా రైళ్లు తనిఖీ చేశారు. నెల్లూరులో జన శతాబ్ది రైల్లో అనుమానంగా తిరుగుతున్న ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా ఇతను పాత నేరస్తుడని గతంలో ఇతనిపై హైదరాబాదు,విజయవాడ, కర్నూలు, నంద్యాల,తిరుపతి రైల్వే స్టేషన్లలో దొంగతనాలకు సంబంధించి 10కి కేసుల్లో నేరస్తుడుగా ఉన్నాడని తెలిసింది.ముద్దాయి నుండి రెండు సెల్ ఫోన్లు రెండు లాప్టాప్‌లు 143 గ్రాముల బంగారం మొత్తం సుమారు 12 లక్షల రూపాయలు విలువచేసే సొత్తును రికవరీ చేశామని ముద్దాయి దివ్యాంగుడుగా రైల్వే టికెట్ తీసుకుని రాత్రి సమయాల్లో ఏసీ బోగీలోకి ప్రవేశించి నిద్రపోతున్న ప్రయాణికులు వద్ద ఉన్న బ్యాగులు, విలువైన వస్తువులు దొంగతనాలు చేస్తుంటాడు.

మానసిక దివ్యాంగులకు ఆహారం పంపిణీ

విశాలాంధ్ర-కందుకూరు: కాకు తిరిపాలమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు కాకు కిరణ్ బాబుకందుకూరు పట్టణంలో కోవూరు రోడ్డు నందు స్వర్ణ స్వయంకృషి మానసిక దివ్యాంగుల పాఠశాలలో బుధవారం దివ్యాంగులకు ఆహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆర్య వైశ్య మీడియా చైర్మన్ చక్కా వెంకట కేశవ రావు మాట్లాడుతూ పెద్దవారిని స్మరించుకునేటప్పుడు సేవా కార్యక్రమం చేయడం ఎంతో మంచి కార్యక్రమం అని అన్నారు. విద్యార్థి వయసు నుంచి సేవా కార్యక్రమాలు అలవర్చుకోవడం మంచి లక్షణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కిరణ్ స్నేహితులు చక్కా చైతన్య గుప్తా నరేష్, నజీర్, సమీర్, తదితరులు పాల్గొన్నారు.

సారథ్యం సభకు భారీగా తరలిన బిజెపి శ్రేణులు..

విశాలాంధ్ర-కావలి : బిజేపీ కావలి పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఒకటో పట్టణ అధ్యక్షులు మంద కిరణ్ కుమార్ నేతృత్వంలో నెల్లూరులో జరిగే సారథ్యం సభకు బీజేపీ శ్రేణులు తరలివెళ్లారు. నూతనంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి బాధ్యతలు చేపట్టిన పివిఎన్ మాధవ్ పర్యటన సందర్భంగానెల్లూరు నగరంలో జరిగే శోభాయాత్ర, సారథ్యం సభకు కావలి నుండి బీజేపీ నాయకులు కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా టెలికం అడ్వైజర్ కమిటీ సభ్యులు బిజెపి సీనియర్ నాయకులు కుట్టు బోయిన బ్రహ్మానందం, జీఎస్టి కౌన్సిల్ సభ్యులు అమరా వెంకట సుబ్బారావు పట్టణ ప్రధాన కార్యదర్శి గుడిపల్లి ప్రసన్నకుమార్, ఉపాధ్యక్షులు కోడూరు మురళీకృష్ణ, దేవుండ్ల రాకేష్, ఇన్నమూరి సుబ్రహ్మణ్యం, పసుపులేటి సుధాకర్, వల్లపు తిరుపతయ్య, కామినేని ఉదయలక్ష్మి, నెల్లూరు సుభాష్, పువ్వల శ్రీనివాసులు, షేక్ మస్తాన్, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

నేడే నార్త్ రాజుపాలెంలో అన్నదాత సుఖీభవ కార్యక్రమం

విశాలాంధ్ర- విడవలూరు: కొడవలూరు మండలం నార్త్ రాజు పాలెం లో అన్నదాత సుఖీభవ ర్యాలీ జరుగుతుందని కోవూరు ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని అధ్యక్షత వహిస్తాదని ఎమ్మెల్యే పిఏ తెలిపారు ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని రైతు సోదరులంతా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు తెలిపారు.

ముసునూరులో తాగునీటి సమస్య పరిష్కారం

విశాలాంధ్ర-కావలి : కావలి పట్టణంలోని 14, 15 వార్డులలో తాగునీటి సమస్య పరిష్కారం కోసం మాగుంట పార్వతమ్మ లే-అవుట్‌లోని బావిని పరిశీలించారు. ముసునూరులోని ఓవర్ హెడ్ ట్యాంకును పరిశీలించారు. ముసునూరు నీటి కొరతను పరిష్కరించేందుకు కావలి నియోజక వర్గ శాసన సభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి చొరవతో రూ. 10 లక్షల మేర నిధులు మంజూరు చేశారు. త్వరలోనే ముసునూరులో తాగునీటి సమస్యను పరిష్కరిస్తామని కావలి పురపాలక సంఘ కమిషనరు తెలిపారు. కమీషనరు వెంట ఇంజనీరింగ్ విభాగాధిపతులు, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

శరత్ ఇండస్ట్రీస్ లిమిటెడ్

(CIN: L05005AP1990PLC011276)

రిజిస్టర్డ్ ఆఫీస్ : వెంకన్నపాలెం గ్రామం, టి.పి.గూడూరు మండలం,నెల్లూరు జిల్లా, ఏపి-524002,

ఇ-మెయిల్ ఐడి: cs@sharatindustries.com, వెబ్‌సైట్ :www.sharatindustries.com, మొబైల్ నం: 88976 28787

30 జూన్, 2025తో ముగిసిన త్రైమాసిక కాలం కొరకు ఆడిట్ చేయబడని

స్టాండలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల ప్రకటన

సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్స్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015 (సెబీ లిస్టింగ్ రెగ్యులేషన్స్)యొక్క రెగ్యులేషన్ 33కి లోబడి 30 జూన్, 2025 ముగిసిన త్రైమాసిక కాలం కొరకు కంపెనీ యొక్క చట్టబద్ధ ఆడిటర్ల యొక్క పరిమిత సమీక్ష నివేదికతో పాటు ఆడిట్ చేయబడని స్టాండలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాలను 13 ఆగస్టు, 2025న జరిగిన సమావేశంలో కంపెనీ డైరెక్టర్ల బోర్డు ఆమోదించడమైనది.

చట్టబద్ధ ఆడిటర్ల పరిమిత సమీక్ష నివేదికతో పాటు పైన తెలిపిన ఆర్థిక ఫలితాలు కంపెనీ వెబ్‌సైట్ https://sharatindustries.com/share-holder-information మరియు బిఎస్‌సి లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ (www.bseindia.com)లో అందుబాటులో ఉన్నవి.

సెబీ లిస్టింగ్ రెగ్యులేషన్స్ యొక్క రెగ్యులేషన్ 47కు లోబడి కంపెనీ యొక్క ఆర్థిక ఫలితాలను ఈ కింద ఇవ్వబడిన **క్యూఆర్** కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా పొందవచ్చునని మేము మీకు తెలియజేయడమైనది.

ప్రదేశం : నెల్లూరు

తేదీ : 13 ఆగస్టు, 2025

శరత్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ తరఫున

సం/-

శరత్‌రెడ్డి సబ్బెళ్ల,

హోల్ టైమ్ డైరెక్టర్

డిఐఎన్: 02929724

రైతుల ఖాతాలలో ప్రధానమంత్రి ఫసల్ బీమా నగదు జమ

విశాలాంధ్ర-జలదంకి: రైతుల బ్యాంకు ఖాతాలలో 2022 రబీ పంటకు సంబంధించి ఇన్సూరెన్స్ క్లెయిమ్ నగదు జమ అవుతుంది. సోమ మంగళ వారములలో బ్రాహ్మణక్రాక రైతన్నలకు వారి వారి ఖాతాలలో నగదు జమ అయినట్లు మెసేజీలు వస్తున్నాయి. సాగు చేస్తున్న విస్తీర్ణాన్ని బట్టి ఒక్కో రైతుకి వేలల్లోనే నగదు జమ అవుతుండడంతో రైతన్నలు తమ కష్టానికి తగిన ప్రతిఫలం దక్కిందని, పంట నష్టపోయినా కూడా ప్రధానమంత్రి ఫసల్ బీమా తమను ఆదుకుందని హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంగా జిల్లా బిజెపి కార్యదర్శి మారెళ్ళ బ్రహ్మారెడ్డిని మాట్లాడుతూ ఫసల్ బీమా యోజన నగదు రైతుల ఖాతాలలో జమ అయిందని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం రైతన్నల ప్రయోజనాల కోసమే ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. రైతుల శ్రేయస్సు బిజెపి ధ్యేయమన్నారు. నెల్లూరులో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ పర్యటన ఉందని, కస్తూరిబా కళాక్షేత్ర ప్రాంగణంలో సమావేశం జరగనుందన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. వి ఆర్ సి నుంచి ర్యాలీగా కస్తూరిబా కళాక్షేత్రం వరకు వెళ్తామని, అందరూ ర్యాలీలో పాల్గొనాలని కోరారు.

నక్ష సర్వే కార్యక్రమంపై అవగాహన కల్పించండి – కమిషనర్ వై.ఓ నందన్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: భారత ప్రభుత్వం, గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖలోని భూముల వనరుల విభాగం ద్వారా, నగర ప్రాంతాలలో భూముల సర్వేను ఆధునికంగా, సాంకేతికంగా డిజిటల్ విధానంలో నిర్వహించడానికి నక్ష పేరుతోఒక వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించిందని, ప్రజల స్థిరాస్తులకు ఎంతో ప్రయోజనం చేకూర్చే నక్ష సర్వే నిర్వహణ గురించి ప్రజలందరికీ అవగాహన కల్పించాలని కమిషనర్ వై.ఓ నందన్ కోరారు.నక్ష సర్వే నిర్వహణపై సమీక్షా సమావేశాన్ని కార్పొరేషన్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో బుధవారం నిర్వహించారు. కమిషనర్ పాల్గొని నెల్లూరు నగరపాల సంస్థకు

సంబంధించిన ఓఆర్ఐ నమూనాను నక్ష బృందానికి అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సర్వే ఆఫ్ ఇండియావిభాగం నుంచి నక్ష సర్వే నిర్వహిరేందుకు అవసరమైన నెల్లూరు నగరపాలక సంస్థ ఓఆర్ఐ నమూనాను రూపొందించి అందజేశారని తెలిపారు.నక్ష సర్వే నిర్వహణ ద్వారా పట్టణ ప్రణాళిక, అభివృద్ధి, మౌలిక సదుపాయాల నిర్ణయాలకు తోడ్పాటును అందించి పౌరుల ఆస్తి రికార్డులు, పన్నులలో పారదర్శకత, సమర్థతలను కలిగివుంటుందని వివరించారు. ప్రజలకు ఎంతో ఉపయోగకరమైన నక్ష సర్వే నిర్వహణ గురించి ప్రజలందరికీ అవగాహన కల్పించి సర్వే బృందాలకు సహకరించేలా పర్యవేక్షించాలని కమిషనర్ సూచించారు. ఈ సమావేశంలో నెల్లూరు నగర పాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగం సిటీ ప్లానర్ హిమబిందు, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ సతీష్ బాబు,వార్డు సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఎంఎంసి ప్రమాణం స్వీకారోత్సవానికి స్థలపరిశీలన

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు వ్యవ సాయ మార్కెట్ కమిటీ స్థల ప్రాంగణంలో గురువారం జరగబోయే చైర్మన్, డైరెక్టర్ల ప్రమాణ స్వీకారోత్సవానికి రాపూరు మండల యువ నాయకులు చెన్ను అశోక్ కుమార్ రెడ్డి బుధవారం సభావేదికను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రాపూరు మండల సీనియర్ నాయకులు మాజీ సోసైటి చెర్మన్ చెన్ను భాస్కర్ రెడ్డి, సైదాపురం నాయకులు దిలీప్ నాయుడు, సుబ్రమణ్యం నాయుడు, శ్రీనివాస్ నాయుడ, రాపూరు మండల సీనియర్ నాయకులు నల్లవడ్ల వెంకటరమణారెడ్డి, మూరం రెడ్డి మధురెడ్డి, సంజీవరెడ్డి, సమయం ప్రసాద్, కానగల పెంచలయ్య, మల్లయ్య, వెంకటేశ్వర్లు,రామయ్య రమణయ్య, చిన్నబ్బాయ, నాగభూషణ్ రెడ్డి పాల్గొన్నారు.

ఆవుల వివాహానికి హాజరైన కాకాని పూజిత

విశాలాంధ్ర -మనుబోలు: మనుబోలు మండలంలోని జట్ల కొండూరు గ్రామ యువనేత ఆవల తులసి రామ్ యాదవ్ కుటుంబంలో వివాహానికి రాష్ట్ర మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాని పూజిత హాజరై వధూవరులను ఆశీర్వదించారు.నాన్న అడుగుజాడల్లో నడుస్తూ ప్రజలందరికి అందుబాటులో వుంటూ ప్రతి ఒక కార్యకర్తలకు అండగ ఉంటాము అని పూజిత తెలియచేయడం జరిగింది,ఈ కార్యక్రమం లోఆవుల రమేష్, ఆవుల బాబురావు, ఆవుల తులసి రామ్, ఆవుల జగదీష్, మండల కన్వీనర్ బొమ్మిరెడ్డి హరిగోపాల్ రెడ్డి, ఎంపీపి వజ్రమ్మ, కాగితాలపూరు ఎంపీటీసీ వెంకటసుబ్బయ్య యాదవ్, రామిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి దాసరి భాస్కర్ గౌడ్,రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి కడివేటి చంద్రశేఖర్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి, ఆదినారాయణ యాదవ్, ధనుంజయ రెడ్డి,ఈగ సురేష్, జట్లకొండూరు పంచాయతీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

కోడూరు బీచ్ రోడ్డుకు మోక్షంపై హర్షం

విశాలాంధ్ర - నెల్లూరు : సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని కలిసి కోడూరు వేళాంగిణి చర్చి ప్రతినిధులు ధన్యవాదాలు తెలియజేశారు. గుంతలమయంగా మారిన రోడ్డుతో చర్చికి వచ్చే భక్తులతో పాటు పర్యాటకులకు అనేక ఏళ్లుగా ఇబ్బందులు పడుతున్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే కోడూరు బీచ్ రోడ్డు నిర్మాణంపై ప్రత్యేక దృష్టి పెట్టిన సోమిరెడ్డి రోడ్డు నిర్మాణానికి రూ. 3.85 కోట్లు మంజూరు చేయించారు. సందర్భంగా కోడూరు ప్రాంత ప్రజలు, చర్చి ప్రతినిధులు ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు.

మాజి సర్పంచ్ ఇందిరమ్మకు ఘన నివాళి

విశాలాంధ్ర-మనుబోలు : మండలంలోని అక్కంపేట మాజీ సర్పంచ్ కీర్తిశేషులు చిల్లకూరు ఇందిరమ్మకు వివిధ పార్టీల నాయకులు కుటుంబ సభ్యులు బంధువులు బుధవారం నివాళులర్పించారు. ఆమె చిత్రపటానికి పూలమాలు లేసి శ్రద్ధాంజలి ఘటించారు. అక్కంపేట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చిల్లకూరు ఇందిరమ్మ లేట్ చిల్లకూరు రాఘవరెడ్డి నెల్లూరు భక్తవత్సల నగర్‌లో నివసిస్తున్న సంగతి తెలిసిందే. అపోలో హాస్పిటల్‌లో అనారోగ్యంతో చికిత్స పొందుతూ ఆగస్టు 1వ తేదీ స్వర్గస్తురాలయ్యారు. ఆమెకు ఒక కుమారుడు రాకేష్ రెడ్డి ఎన్నారై కూతురు రేఖ సంతానం. భక్తవత్సనగర్‌లో ఆర్టీవో ఆఫీస్ దగ్గరలో ఆ నివాసంలో బుధవారం ఉత్తరక్రియలు నిర్వహించారు. కుమారుడు చిల్లకూరు రాజేష్ రెడ్డి నీలిమ. అమెరికాలో నివసిస్తున్నారు కుమార్తె బాలిరెడ్డి రేక బాలిరెడ్డి మారుతి రెడ్డి బిజెపి నాయకుడు సమక్షంలో చివరిసారిగా నివాళులర్పించారు. అలాగే ఆమెకు నివాళులర్పించేందుకు కావలి మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి. కావలి వైసిపి నేత శివకుమార్ రెడ్డి. బిజెపి నాయకుడు సన్నారెడ్డి సురేష్ రెడ్డి సతీమణి. సర్వేపల్లి నియోజకవర్గ ఏఎంసీ చైర్మన్ గాలి రామకృష్ణారెడ్డి. సొసైటీ అధ్యక్షులు పొన్నూరు రామకృష్ణయ్య మాజీ నీటి సంఘం అధ్యక్షులు సూరిశెట్టి నాగేశ్వరరావు. సొసైటీ అధ్యక్షులు సన్నారెడ్డి సురేష్ రెడ్డి. కలేపాడు సర్పంచ్ పార్లపల్లి మధురెడ్డి. పార్లపల్లి శ్రీనివాసులు రెడ్డి, పార్లపల్లి శ్రీకాంత్ రెడ్డి. అల్లారెడ్డి రవీందర్ రెడ్డి, దగ్గవోలు రామిరెడ్డి, ఏళ్ల యానాద నాయుడు, ఎస్.కె అమీర్ భాష. చెరెడ్డి వెంకటరమణారెడ్డి. ఇనమడుగు పెంచల రెడ్డి.గాలి శ్రీనివాస్ రెడ్డి గాలి బేబక్క. పొన్నూరు శ్యామలమ్మ (చిట్టెక్క) పొన్నూరు శ్రీకాంత్ రెడ్డి. ఏలూరుకోదండరామి రెడ్డి, ఏలూరు పద్మమ్మ. ఏలూరు నరేష్ రెడ్డి (అక్కంపేట) ఎదనపర్తి పద్మమ్మ, ఎదనపర్తి భాస్కర్ రెడ్డి, దొడ్డి రవీందర్ రెడ్డి, దొడ్డి సత్యమ్మ, దొడ్డి భవాని. చిట్టమూరు నర్సారెడ్డి చిట్టమూరు సరసమ్మ, చిట్టమూరు శ్రీనివాసరెడ్డి చిట్టమూరు పరం దామిరెడ్డి, చిట్టమూరు మదు రెడ్డి. ప్రముఖ కాంట్రాక్టర్ మెట్టు రవీందర్ రెడ్డి. దొడ్డి రవీందర్‌రెడ్డి దొడ్డి సత్యమ్మ. మంగళ పూరి హైమావతమ్మ. మంగళ పూరి శ్రీనివాసులు రెడ్డి. రాధికమంగలపూరి రాకేష్ రెడ్డి. మంగళపూరి సుకుమార్ రెడ్డి. వెడిచర్ల శ్రీనివాసులురెడ్డి నివాళులర్పించారు.

బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్‌తో రాపూరు నేతల బేటి

విశాలాంధ్ర - రాపూరు : రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పి వి ఎస్.మాధవ్ బుధ వారం తిరుపతికి విచ్చెయుచున్న సందర్భంగా రాపూరు మండల బిజెపి మండేలాధ్యక్షులు దూడల పెంచలయ్య అద్వార్యాన రాపూరు నుండి బిజెపి మండల కార్యదర్శి తిక్కమనేని వేంకట రత్నం నాయుడు,సామర్ల జయసింహ, మనుబోలు శివప్రసాద్,కరిపం సుబ్రమణ్యం. నాయకులు కార్యకర్తలు 80 మందితో స్వాగతం పలికేందుకు తిరుపతికి బయలుదేరారు.

సమస్యలను పరిష్కరిస్తాం : బిజెపి మండల అధ్యక్షుడు వాసిరెడ్డి రామిరెడ్డి

విశాలాంధ్ర -మనుబోలు : మండలంలో నెలకొన్న సమస్యలను బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ దృష్టికి తీసుకుపోయి పరిష్కరిస్తామని బిజెపి మండల అధ్యక్షుడు వాసిరెడ్డి రామిరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని బైపాస్ కూడలి వద్ద బిజెపి జెండాను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ బిజెపి రాష్ట్రఅధ్యక్షుడు పర్యటనకు భారీగా కార్యకర్తలతో కలిసి వెళుతున్నామన్నారు. మండలంలో వేయవలసిన కనెక్టివిటీ రోడ్ల గురించి ఆయన దృష్టికి తీసుకుపోతామన్నారు. మండలాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామన్నారు. అనంతరం జిల్లా నాయకులు బోలా శ్రీనివాసులు మాట్లాడుతూ బిజెపి పార్టీకి ప్రపంచ దేశాల్లోకెల్లా అత్యధిక కార్యకర్తలు కలిగి ఉన్నారన్నారు.బిజెపి మండల అధ్యక్షుడు రామిరెడ్డి ఆధ్వర్యంలో మండలంలో బిజెపి పార్టీని బలోపేతం చేస్తామన్నారు. ప్రతి సమస్య ఆయన దృష్టికి తీసుకుపోతామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మండల నాయకుడు, వలిపి శ్రీనివాసులు, వెంకటకృష్ణారెడ్డి, అజయ్ కుమార్ వెంకయ్య, యాదవ్ శూలం,వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

నూతన వరుడును ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే బుర్రా

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: మండలంలోని కూనిపాలెం గ్రామంలో గోసు వెంకట రమణయ్య,దత్తాత్రమ్మ కుమారుడు మనోహర్, మైధిలి వివాహ వేడుకలలో మాజీ శాసనసభ్యులు కందుకూరు వైసీపి ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ పాల్గొని నూతన వరుడును ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వైసీపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పెండ్లి కుమార్తెను ఆశీర్వదించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

విశాలాంధ్ర-వలేటివారిపాలెం : లింగపాలెంలో నవులూరి పాపయ్య, లక్ష్మీరాజ్యం ల కుమార్తె ఝాన్సీ రాణి వివాహం సందర్భంగా ఇంటి వద్ద జరిగిన నలుగు కార్యక్రమానికి కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరారు హాజరై పెండ్లి కుమార్తె ఝాన్సీరాణిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, నాయకులు పాల్గొన్నారు.

ఉత్తమ పాఠశాలల అవార్డుకు ఎంపికైన చుండి ఆదర్శ పాఠశాల

విశాలాంధ్ర-వలేటివారిపాలెం : రాష్ట్రవ్యాప్తంగా ఉత్తమ పాఠశాలల ఎంపికలో నెల్లూరు జిల్లా తరఫున వలేటివారిపాలెం మండలం చుండి ఆదర్శ పాఠశాల ఉత్తమ పాఠశాలగా ఎంపికఅయినట్లు చుండి ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ వడమటి శ్రీ వెంకటేశ్వర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తమ పాఠశాల అవార్డుల ఎంపికకు రాష్ట్రవ్యాప్తంగా 10 పాఠశాలలను ఎంపిక చేసినట్లు పరీక్షల విభాగం సంచాలకులు శ్రీనివాసరెడ్డి తెలిపారని అన్నారు. యాజమాన్యాల వారీగా పదవ తరగతిలో 100% ఉత్తీర్ణత, అత్యధిక సరాసరి మార్కులు సాధించిన పాఠశాలలను ఎంపిక చేసినట్లు పేర్కొన్నారని అన్నారు. వీరికి ఆగస్టు 15వ తేదీన విజయవాడలో జరిగే స్వాతంత్ర్య దినోత్సవంలో సీఎం చంద్రబాబు చేతుల మీదుగా అవార్డులు ప్రధానం చేయునట్లు ఆయన తెలిపారు. ఆగస్టు 15న విజయవాడలో జరిగే అవార్డుల ప్రధానంలో చుండి ఆదర్శ పాఠశాల తరఫున సీఎం చంద్రబాబు నాయుడు గారి చేత మీదుగా అవార్డును అందుకోనున్నట్లు ఆయన తెలిపారు.

రాష్ట్రంలో ఆక్రమిత భూమిని వెనక్కితీసుకొచ్చాం

ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : రాష్ట్రంలోని 26 జిల్లాల ఇన్స్పెక్టర్ ఆడిటర్ ఆఫ్ వక్ఫ్,జోనల్ అధికారులుగా నియమించిన సూపరింటెండెంట్‌లతో ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్, నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ వీడియో కాన్ఫరెన్స్‌లో రివ్యూ నిర్వహించారు. వక్ఫ్ ఆస్తుల సంరక్షణ, ముస్లిం సమాజ సంక్షేమం, ఆదాయ వృద్ధి, ఉత్పత్తే అజెండాగా రివ్యూ సమావేశం సాగింది. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ, బోర్డు ఏర్పడిన కొంత కాలంలోనే అక్రమణకు గురైన అనేక ఎకరాల భూమిని వెనక్కి తీసుకొచ్చామని, అక్రమణకు గురైన భూమిలో కనీసం 50 శాతం వెనక్కి తీసుకురావాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిభావంతమైన పనితీరును కనపరుస్తున్న పలువురు ఇన్స్పెక్టర్ ఆడిటర్ ఆఫ్ వక్ఫ్‌లను అభినందించారు. జిల్లాల వారీగా, వక్ఫ్ సంస్థల వారీగా వక్ఫ్ బోర్డుకు రావాల్సిన బకాయిల గురించి చర్చించి, బకాయిలను త్వరితగతిన వసూలు చేయాలని అధికారులను సూచించారు. త్వరలో వక్ఫ్ బోర్డ్ తరఫున మొదలు పెట్టబోతున్న స్కిల్ డెవలప్మెంట్, విద్యా పథకంపై సుదీర్ఘంగా చర్చించి అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. ప్రతిభ కనబరిచిన అధికారులను సత్కరిస్తామని తెలిపారు.

నూతన వధువును ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే బుర్రా

విశాలాంధ్ర-వలేటివారిపాలెం :మండలంలోని బొంత వారిపాలెం గ్రామంలో చల్లా మహేష్ మరియు విజయలక్ష్మి ఏకైక పుత్రిక మైధిలి, మనోహర్ వివాహ వేడుకలలో మాజీ శాసనసభ్యులు కందుకూరు నియోజకవర్గం వైయస్సార్ సిపి ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ పాల్గొని నూతన వధువును ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణల్లో బుడ్డి డ్రెయిన్.?

విశాలాంధ్ర-ముత్తుకూరు: రైతుల పంటలు ముంపునకు గురి కాకుండా నాడు సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఏర్పాటు చేసిన బుడ్డి డ్రైన్ నేడు ఆక్రమణలకు గురి కావడంతో డ్రెయిన్ లో నీరు పండిన పంట పొలాల్లోకి పారుతోంది. 1996 మార్చి 10న శంకుస్థాపన చేసిన అప్పటి ఇప్పటి ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సూచన మేరకు శంకుస్థాపన చేసిన నిధులను మంజూరు చేయించి బుడ్డి డ్రైన్ ఏర్పాటు చేయడం జరిగింది. అయితే ఈ డ్రైన్ నిర్మాణం చేసే క్రమంలో ఇరువైపులా కట్టలను బలోపేతం చేసేందుకు ఆ రైతుల భూములను తీసుకుని వాటికి పరిహారం కూడా ఇవ్వడం జరిగింది. గత ప్రభుత్వ హయాంలో ఆ పార్టీకి చెందిన నాయకుల సహకారంతో కొందరు స్వార్థపరులు బుడ్డి డ్రైన్ కట్టలను ఆక్రమించి పంట పొలాల్లో కలిపేసుకోవడం జరిగింది. కొందరు నారు ముళ్ళు గా కూడా చేసేసుకున్నారు.కొందరు ఆ మట్టిని తీసి డ్రైన్ లో వేయడం వల్ల కాలువ లో మీటలు ఏర్పడి సాఫీగా నీరు సాగడం లేదు. అలాగే డ్రైన్ లు సాఫీగా నీరు సాగకపోవడంతో ఆ నీళ్లు పండిన పంట చేలల్లోకి వచ్చేస్తున్నాయి. దీంతో ఈ కాలువ ఏర్పాటు చేసి ప్రయోజనం లేకుండా పోతుంది. ఈ విషయంపై గత ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో రైతులు ఇబ్బంది పడ్డారన్నారు. ప్రస్తుతం ఈ విషయంపై స్థానిక శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి దృష్టికి రైతులు తీసుకెళ్లడం జరిగింది. ప్రస్తుతం రెండో పంటకు నీరు సాఫీగా కూడా ఇవ్వడంతో పంటలు సకాలంలో పడ్డాయి. ముందుగా వేసినటువంటి రైతులు ఈ నెలాఖరు నుండే కోతలు కోసే అవకాశం ఉంది. అయితే ఈ డ్రైన్ లో నీరు పంట పొలాలలో కారణం వల్ల తాము కోతలు కోసుకునేందుకు వీలు లేకుండా పోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నులిపురుగులతో ఆరోగ్య సమస్యలు

విశాలాంధ్ర-ముత్తుకూరు: నులిపురుగులు శరీరంలో ఉండడం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుందని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు దేవి కృప పేర్కొన్నారు. జాతీయ నులి పురుగుల దినోత్సవం సందర్భంగా మండలంలోని 14,174 మందికి ఒకటి నుండి 19 ఏళ్ల మధ్య వయస్సు ఉన్న విద్యార్దినులకు నులిపురుగులు మాత్రలు వేసే కార్యక్రమం నిర్వహించారు. నులిపురుగులు పొట్టలో ఉండడం వల్ల పిల్లలు తీసుకున్న ఆహారాన్ని అధిక శాతం అవి తినేస్తాయన్నారు. అందువల్ల శరీరానికి అవసరమైనటువంటి ఆహారం అందరం పిల్లలలో ఎదుగుదల తగ్గుతుందని, బలహీనంగా కూడా ఉండే అవకాశం ఉందన్నారు. అందువల్ల అప్పుడప్పుడు నులిపురుగుల నివారణకు వైద్యులచే నిర్ధారించబడిన టాబ్లెట్ తీసుకోవడం వల్ల వాటిని నివారించవచ్చని ఆమె తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు 59,ప్రవేట్ పాఠశాలలు 12 లలోని విద్యార్థులకు ఒకేరోజు వైద్య సిబ్బంది పర్యవేక్షణలో ఈ మాటలు వేయడం జరిగిందన్నారు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు పాఠశాలలు6,ప్రవేట్ ఉన్నత పాఠశాలలు 4,గురుకుల కళాశాల = 1,అంగన్వాడీ పాఠశాలలు 68లలో ఈ కార్యక్రమం మంగళవారం మండలంలో నిర్వహించడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ. షుక్కూర్, హెచ్ ఎస్ మార్క్, ఆరోగ్య సహాయకులు బాలకృష్ణ, కళ్యాణ్ కుమార్,, శేషు భాయ్, గురుకుల ప్రిన్సిపాల్ సుజాత పాల్గొన్నారు.

హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో విపిఆర్ దంపతులు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : కేంద్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హర్ ఘర్ తిరంగాకు నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి దంపతులు భాగస్వాములు అయ్యారు. నెల్లూరు నగరంలోని విపిఆర్ నివాసంపై జాతీయ జెండాను ఏర్పాటు చేయించి హర్ ఘర్ తిరంగాకు తమవంతు సంఘీభావం తెలిపారు. ఈ నెల 13 నుంచి 15వ తేదీ వరకు జెండా రెపరెపలాడనుంది. భారత ప్రభుత్వం హర్‌ఘర్ తిరంగా 2025" ద్వారా ప్రజల్లో దేశభక్తి భావాన్ని పెంపొందించడం, ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయడం ద్వారా ఐక్యతను, దేశభక్తిని ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది. జాతీయ జెండా కేవలం ఒక చిహ్నం మాత్రమే కాదు, మన సమష్టి ఐక్యతకు నిదర్శనం. ఈ నేపథ్యంలో హర్ ఘర్ తిరంగ ద్వారా ప్రతి పౌరుడిలో దేశభక్తిని రగిలించడానికి, తమవంతుగా జాతీయ జెండాను విపిఆర్ దంపతులు తమ నివాసంపై ఏర్పాటు చేయించి దేశ భక్తి చాటుకున్నారు.

ప్రపంచ అవయవ దాన దినోత్సవం

విశాలాంధ్ర-కావలి : లైన్స్ క్లబ్ ఆఫ్ నెల్లూరు వారి ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమం డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రపంచ అవయవ దాన దినోత్సవంప్రతి సంవత్సరం ఆగస్టు 13న ప్రపంచ అవయవ దాన దినోత్సవం జరుపుకుంటారు. అవయవదానం గురించి అవగాహన కల్పించడం, ప్రపంచంలోనే అతిపెద్ద అవయవ దాన కార్యక్రమం అయిన ప్రపంచ అవయవ దాన దినోత్సవం ఆగస్టు 13న జరుపుకుంటారు. ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ ఆఫ్ నెల్లూరు వారి ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ ఆఫ్ నెల్లూరు ఎం. మోహన్ రావు మాట్లాడుతూ.ధూమపానం చాలామందిలో ప్రమాదమని తెలిసినా ఉండే అలవాటు ఇది. అధికంగా ధూమపానం చేయండ వల్ల అనేక అనారోగ్యాలకు కారణం అవుతుంది. పొగ తాగేవారికే కాదు పొగను పీల్చేవారిలో

కూడా వ్యాధులు తప్పవు. దీని కారణంగా క్యాన్సర్, స్ట్రోక్స్ వచ్చే ప్రమాదం కూడా పెరుగుతుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. మెదడుకు తగినంత రక్త ప్రసరణను అందించడంలో ఇబ్బందులు తలెత్తుతాయి. ఇటీవలి అధ్యయనాల్లో ధూమపానం వల్ల స్ట్రోక్ వచ్చే అవకాశం ఎక్కువగా ఉందని తేలింది. 80 శాతం ఊపిరితిత్తుల క్యాన్సర్ ధూమపానం వల్ల వస్తుంది. అయినప్పటికీ ధూమపానం నోటి, స్వరపేటిక, ఫారింక్స్ అన్నవాహిక, మూత్రపిండాలు, ధూమపానం, కాలేయం, గర్భాశయం, ప్యాంక్రియస్, కడుపు, మూత్రాశయం వంటి ఇతర క్యాన్సర్లు ప్రమాదం కూడా పెంచుతుంది. అలాగే విద్యార్థిని విద్యార్థులు మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది ఎలా సాగుతుంది అనే విషయం మీద కూడా వివరిస్తూ హెచ్ఐవీ ఎలా సోకుతుంది రక్షణ లేకుండా సెక్స్‌లో పాల్గొనడం, హెచ్ఐవీ ఉన్నవారికి వాడిన సూదులు, సిరంజిలను ఇతరులకు వాడడం, హెచ్ఐవీ సోకినవారి రక్తాన్ని మరొకరిని ఎక్కించడం ద్వారా హెచ్ఐవీ సోకుతుంది. అలాగే, హెచ్ఐవీ ఉన్న తల్లుల నుంచి పిల్లలకు సోకుతుంది. బిడ్డ కడుపులో ఉన్నప్పుడు, కాన్పు సమయంలో లేదా తల్లిపాల ద్వారా బిడ్డకు సోకవచ్చు. సుఖవ్యాధులు సెక్సువల్లీ ట్రాన్స్‌మిటెడ్ డిసీజ్ ఉన్నవారికి హెచ్ఐవీ సోకే రిస్క్ ఎక్కువ.ఎయిడ్స్ అంటే ఏంటి అక్వైర్డ్ ఇమ్యూనో డెఫిషియన్సీ సిండ్రోం ఇది హెచ్ఐవీ ఇంఫెక్షన్ చివరి దశ. ఈ దశలో రోగ నిరోధకశక్తి పూర్తిగా క్షీణిస్తుంది. హెచ్ఐవీ ఉన్నవారందరికీ ఎయిడ్స్ వస్తుందా కాదు.ఈ కార్యక్రమంలో డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్. డాక్టర్ టివి రావు, లైన్స్ క్లబ్ ఆఫ్ నెల్లూరు వి. శ్రీధర్ .. లైన్స్ క్లబ్ నెల్లూరు క్లబ్ ప్రెసిడెంట్, ఏ. కాశి, టి. కృష్ణ కుమార్, ఎం మోహన్ రావు, వై వి రావు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
అక్షరాక్షరం అభ్యుదయం
విలేకరులు కావలెను
నెల్లూరు జిల్లాలో దిగువ పేర్కొన్న మండలాలలో పనిచేయుటకు విలేకరులు కావలెను.
ఇంటర్‌మీడియట్ చదివి, తెలుగు బాషా పరిజ్ఞానం కలిగిన వ్యక్తులు అర్హులు.
పనిచేయవలసిన మండలాలు :
నెల్లూరు సిటీ, నెల్లూరు రూరల్, టి.పి. గూడూరు, ఇందుకూరిపేట, వెంకటాచలం, పొదలకూరు, సంగం, కోవూరు, ఎ.ఎస్.పేట, ఆత్మకూరు, చేజర్ల, అనంతసాగరం, బుచ్చిరెడ్డిపాళెం, అల్లూరు, కొండాపురం, సీతారామపురం, దుత్తలూరు, వరికుంటపాడు, గుడ్లూరు, సైదాపురం
గమనిక: ఆయా మండలాల్లో స్థానికులై ఉండాలి
సంప్రదించవలసిన నెంబర్లు: 8074872332